ప్రశ్నించే గొంతుక ప్రవీణ్‌కుమార్

ధరూరులో కూలీలతో మాట్లాడుతున్న బండ్లజ్యోతి

- ఎమ్మెల్యే బండ్ల సతీమణి జ్యోతి
- ముగిసిన ప్రచారం

ధరూరు, మే 11: తెలంగాణలో అమలు కాని ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్‌ను జాతీయ స్థాయిలో ఎండగట్టేందుకే కారుగుర్తుకు ఓటే యాలని గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి శనివారం చివరిరోజు కావడంతో ఆమె మండల కేంద్రంలోని ఉపాధిహామీ కూలీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలందరికీ సం క్షేమం పంచిన స్వరాష్ట్ర సాధకుడు కేసీఆర్ నిలబెట్టిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటేస్తే ఢిల్లీలో పార్ల మెంట్ వేదికగా మన గులాబీ జెండాకు గౌరవం దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ రామేశ్వరి, మాజీసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ దౌలన్న, రామన్న,దేవ రాజు పాల్గొన్నారు.

సోదరుడి గెలుపునకు సోదరి ప్రచారం

అలంపూర్, మే 11 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపుకోసం ఆయన సోదరి డాక్టర్ సబిత ఆనంద్ అలంపూరు పట్టణంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని వివరిస్తున్నారు. ఆమెతో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు నా రాయణరెడ్డి, వెంకట్రామయ్యశెట్టి, కౌన్సిలర్ ఇంతియాజ్‌అలీ, జయరాముడు, ఎంఆర్‌పీఎస్ నాయకులు హుసేన్ పాల్గొన్నారు.

గ్రామగ్రామాన బీఆర్ఎస్ ప్రచారం

అయిజరూరల్, మే 11 : మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ తరపునన నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం చిన్నతాండ్రపాడు, సంకాపురం, వెంకటాపురం, తూంకుంట, బింగిదొడ్డి, ఎక్లాస్‌పురం గ్రామా ల్లో కారుగుర్తుకు ఓటు వేయాలన్నారు.

పేదల పెన్నిధి కేసీఆర్

వడ్డేపల్లి, మే 11 : పేదల పాలిట పెన్నిదిగా నిలిచి వారి సంక్షేమానికి కృషిచేసిన కేసీఆర్‌కు పూర్వవైభవం తెద్దామని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కరుణ అన్నారు. శనివారం మహిళలతో కలిసి ప్రచారం నిర్వహించారు.

అయిజలో..

అయిజ, మే 11 : నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ కార్యకర్తలు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం అయిజ పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో ముమ్మరంగా ప్రచారం

మల్దకల్, మే 11: మండలంలోని పెద్దపల్లి, తాటికుంట, బిజ్వారం, పాల్వాయి, మల్దకల్, మేకలసోంపల్లి, శేషంపల్లి, నాగర్‌దొడ్డిలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తరపున శనివారం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మన్న, జయమ్మ, యాకో బు పాల్గొన్నారు.

కేటీదొడ్డిలో..

కేటీదొడ్డి, మే 11: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేస్తేనే మ నందరి భవిష్యత్ బాగుంటుందని వెంకటాపురం మాజీ సర్పంచ్ ఆంజనేయులు సూచించారు.

బీఆర్ఎస్సే శ్రీరామరక్ష

ఆత్మకూరు, మే 11: తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ మండలాధ్ యక్షుడు రవికుమార్‌యాద వ్ అన్నారు. శనివారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్ర చారం ముమ్మరంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, పీఏసీసీఎస్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

అమరచింత, మే 11: ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, రాజు, సుధాకర్, కుర్మారెడ్డి, వెంకటన్న ఇంటింటి ప్రచారంలో ప్రజలను కోరారు. శనివారం నాగల్‌కడ్మూర్, క్రిష్ణంపల్లిలో నాయకులు, కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు.

ప్రజాసంక్షేమానికి బీఆర్ఎస్ కృషి

పాన్‌గల్, మే11: ప్రజాసంక్షేమానికి బీఆర్ఎస్ కృషి చేస్తోందని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం మండలకేంద్రంతోపాటు చిక్కేపల్లి, కదిరేపాడులో ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాంచందర్ పాల్గొన్నారు.

కొత్తకోటలో..

కొత్తకోట, మే 11: రైతుల కష్టాలు తొలగాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేయాలని జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని అమడబాకుల, పాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే పట్టణంలో మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, కనిమెట్టలో ఎంపీపీ గుంతమౌనిక ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

గోపాల్ పేటలో

గోపాల్‌పేట, మే 11: బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ.. గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రచారంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ హర్యానాయక్, కృష్ణారావు పాల్గొన్నారు.

ఆర్ఎస్‌పీ గెలుపుఖాయం

గట్టు, మే 11: నాగర్‌కర్నూలు పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపు ఖాయమని సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ బాసు హనుమంతు ధీమా వ్యక్తం చేశారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కిష్టప్ప, హనుమంతు, సామేల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ తోడుదొంగలు

మదనాపురం, మే 11: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మన్నె శ్రీనివాస్‌రెడ్డికి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కృష్ణయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదగిరి, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, మే 11: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని రాష్ట్ర నాయకురాలు డాక్టర్ ప్రత్యూష అన్నారు. శనివారం షాపూర్, రుక్కన్నపల్లి, కోతులకుంటతండా, సురాయపల్లి, మానాజీపేట తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల సమన్వయకర్త అశోక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణయ్య పాల్గొన్నారు.

ఆర్ఎస్‌పీని గెలిపించుకుందాం

గద్వాల రూరల్, మే 11: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకుందామని సతీశ్‌కుమార్ అన్నారు. శనివారం జమ్మిచేడు 4,5వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో విండో డైరెక్టర్ నారాయణ, రాముడు పాల్గొన్నారు.

అలంపూర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆర్ఎస్‌పీ సోదరి సబితా ఆనంద్

మల్దకల్‌లో కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

శాంతినగర్‌లో ప్రచారంని ర్వహిస్తున్న గులాబీ నేతలు

ఆత్మకూర్‌లో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

కనిమెట్టలో మాట్లాడుతున్నఎం పీపీగుం తమౌనిక

గట్టులో ప్రచారం చేస్తున్న బాసుహ నుమంతు

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి

- డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క
- అయిజ. పెబ్బేరులో జనజాతర ర్యాలీ

అయిజజ నజాతరర్యాలీలో మాట్లాడుతున్నడి ప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

అయిజ/పెబ్బేరు, మే 11: దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి పక్షాన శనివారం అయిజ, పెబ్బేరు పట్టణాల్లో నిర్వహించిన జనజాతర ర్యాలీకి డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని పదేండ్ల బీజేపీ పాలనతో అన్ని వర్గాలు తీవ్రంగా నష్ట పోయాయన్నారు. బీజేపీతోనే దేశ ఆర్థిక వ్యవస్థ మందగించిందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయడంతోపాటు కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చే విధంగా బీజేపీ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకున్నదన్నారు. తెలంగాణ ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందిస్తామన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవిని గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

కొత్తకోట, మే11: విద్యావ్యవస్థ భ్రష్టు పట్టిందని, పాఠశాలలు బలోపేతం కావాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లకు రానున్న పే రివిజన్ కమిషన్ మంచి వేతనం రావాలంటే 50శాతం ఫిట్‌మెంట్ రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం బలపరిచిన డాక్టర్ మల్లురవి, చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సమావేశంలో వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, బాల్‌నారాయణ, సిరాజుద్దీన్, వెంకట్‌రెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

గద్వాల ఎస్పీ రితిరాజ్

పోలీస్ సిబ్బందికి సూచనలుఇ స్తున్న ఎస్పీ రితిరాజ్

ఎర్రవల్లి చౌరస్తా, మే 11 : సోమవారం నిర్వహించే పార్లమెంటు ఎన్నికలలో సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కాకుండా, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. శనివారం ఎన్నికల రోజు పోలీస్‌సిబ్బంది పాటించాల్సిన జాగ్రత్తలపై 10వ ప టాలంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రతిఒక్కరిని క్యూ పద్ధతిలో పోలింగ్‌కేంద్రంలో ఒక్కొక్కరిని మాత్రమే అనుమతించాలని సూచించారు. పోలింగ్ బూత్‌లోకి బూత్ ఎన్నికల అధికారి పిలిస్తే మాత్రమే వెళ్లాలి లేదంటే వెళ్లకూడదని, ప్రిసైడింగ్ అధికారి సలహాల మేరకు నడుచుకోవాలని, పోలింగ్‌బూత్‌లో ఓటర్లు గుంపులుగా రావడానికి అనుమతి ఇవ్వకూడదన్నారు. సాయంత్రం 6 గంటల తరువాత ఎవ్వరినీని లోనికి పంపకూడదని ఒకవేళ అప్పటికే ఓటర్లు క్యూలైన్‌లో ఉంటే పోలింగ్ అధికారి వారికి స్లిప్స్ అందించడం జరుగుతుందని వారిని మాత్రమే అనుమతించాలని సూచించారు. ఎన్నికల పోలింగ్ కేంద్రం వద్ద ఏదైన సమస్య ఉందని భావిస్తే వెంటనే రూట్‌మొబైల్ ఇన్‌చార్జి అధికారికి లేదా లోకల్ ఎస్సైకి సమాచారం అందించాలని, ఏదైనా పెద్ద సమస్యలు తలెత్తితే ఎస్సైలు నోడల్‌పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో పదోపటాలము కమాండెంట్ సాంబయ్య, డీఎస్పీ నరేందర్‌రావు, సీఐ రవి బాబు, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధురాలిపై దాడిచేసిన ఇద్దరి అరెస్ట్

నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

ఖిల్లాఘణపురం, మే 11: సోలీపూర్‌కు చెందిన మంగనూరి చంద్రమ్మ పై శుక్రవారం ఉదయం దాడిచేసిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెం దిన చంద్రమ్మ చేతబడి చేసి తమ బంధువుల మృ తికి కారణమైందని అదే గ్రామానికి చెం దిన మీసాల బాలరాజు, మంగనూరి మహేశ్ కలి సి శుక్రవారం ఉదయం వేటకొడవలితో దాడిచేశారు. పదేండ్ల కిందట మృతిచెందిన తండ్రి మీసాల పెద్ద రాములు, ఇటీవ ల మృతిచెందిన బావమరిది నరేశ్ మృతికి చంద్రమ్మ కారణమని భావించారు. శుక్రవారం ఉదయం బా లరాజు, మహేశ్ వృద్ధురాలి ఇంటికెళ్లారు. బా లరాజు కాపలా ఉండగా.. నరేశ్ దుస్తులను మహేశ్ ధరించుకొని వేట కొడవలితో వృద్ధురాలిని పలుమార్లు నరికాడు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువు ట్యాం కుబండ్‌లో రక్తపు మరకలైన దుస్తులు, వేట కొడవలిని పారవేశారు. పోలీసులు కేసు న మోదుచేసిన విచారణ చేపట్టగా.. శనివారం ఉదయం నిందితులు బాలరాజు, మహేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకొన్నారు. పారవేసిన దుస్తులు, ఆయుధాన్ని చూపించగా నిందితులను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్సై తెలిపారు.

సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నజర్

- వనపర్తి ఎస్పీ రక్షితామూర్తి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్నఎస్పీర క్షితామూర్తి

వనపర్తి టౌన్, మే 11: పార్లమెంట్ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నజర్‌తోపాటు కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నామని ఎస్పీ రక్షితామూర్తి అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో కలిసి ఎస్పీ సమీక్ష నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 1,233మంది పోలీస్ బలగాలతో పటిష్ఠ బందోబస్త్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో సిబ్బంది పని చేయాలని సూచించారు. ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తున్నామని, ప్రతి మండలానికి ఇన్‌స్పెక్టర్ల స్థాయి అధికారులతో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, రోడ్డు మొబైల్, 61 క్విక్ రియాక్షన్ టీమ్స్, స్ట్రయికింగ్ టీమ్స్ 4, కేంద్ర బలగాలు, 300మంది కర్ణాటక బలగాలు అందుబాటులో ఉన్నారన్నారు. సమస్యాత్మక కేంద్రాలు 103 ఉన్నాయని, సాధారణ పోలింగ్ కేంద్రాలు 453 మొత్తం 556 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ఇప్పవరకు రూ.కోటి40లక్షల78వేల నగదు, 25.23 లీటర్ల లిక్కర్ అంచనా రూ.12.31లక్షల లిక్కర్ సీజ్ చేశామని, 2,602 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. లైసెన్స్ డిపాజిట్లను కూడా స్వాధీనం చేసుకున్నామని, సమావేశంలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, డీఎస్పీలు, సీఐలు తదితరులు ఉన్నారు.

జిల్లాలో 144 సెక్షన్ అమలు

ఈనెల 13న వనపర్తి జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ రక్షితామూర్తి తెలిపారు. ఈనెల 11న సా యంత్రం 6గంటలనుంచి 14వ తేదీ సాయంత్రం 6గంటల వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, నలుగురు అంతకంటే ఎక్కువమంది గుంపులుగా తిరుగొద్ద ని, బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధమని, పోలింగ్ కేంద్రాల చుట్టూ గుమికూడి ఉండకూడదన్నారు. కేంద్రంవద్ద 100మీటర్ల లైన్‌ను దాటి ఎవరూ రాకూడదని, ఈ విషయాన్ని ప్రజలు దృష్టిలో ఉంచుకొని, పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఆమె చెప్పారు. నియోజకవర్గం కానీ ప్రజలు ఉండరాదని, ఎవరైనా ఎన్నికల సమయంలో ప్రలోభపెట్టినట్లు తెలిస్తే వెంటనే 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాల సందర్శన

అమరచింత, మే 11: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, ఉర్దూ మీడియం, డీఎంఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శనివారం రాత్రి మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ సెహంగ్ గ్యాచో బ్యూట్యా అమరచింత తాసీల్దార్ షేక్‌చంద్‌పాషాతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంఈవో భాస్కర్ సింగ్, ఆర్ఐ గోపాల్, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

మూడోవిడుత ర్యాండమైజేషన్‌పూ ర్తి

గద్వాల అర్బన్, మే 11: పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా నాగర్‌కర్నూల్ ఎంపీ ఎన్నికల సాధారణ పరిశీలకుడు రుచేష్ జైవన్షి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో పోలింగ్ సిబ్బందికి మూడో విడుత ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్, గద్వాల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సమక్షంలో గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు మొత్తం 594 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి గద్వాల నుంచి 1,456 అలంపూర్ నుంచి 1,400 సిబ్బందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లానుంచి ఎల్‌డీఎం అయ్యప్పరెడ్డి, ఈడీఎం శివ పాల్గొన్నారు.

ఈవీఎంల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ సంతోశ్ వెల్లడి

సమావేశంలో మాట్లాడుతున్నకలె క్టర్ సంతోశ్

ఉండవెల్లి, మే 11 : 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈవీఎంలు, వీవీప్యాట్స్, ఇతర సామగ్రిని పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కౌంటర్ టేబుల్ ఇన్‌చార్జీలకు కలెక్టర్ సంతోశ్ ఆదేశించారు. మండలంలోని అలంపూర్ చౌరస్తా మార్కెట్ యార్డులో శనివారం నియోజకవర్గస్థాయి అధికారులతో ఎన్నికల సామగ్రి పంపిణీపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులకు వచ్చే అధికారులకు ఎప్పటికప్పుడు హెల్ప్‌డెస్క్ ద్వారా సమాచారం ఇచ్చి వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా చూడాలన్నారు. ఉద్యోగులకు కేటాయించిన 31 కౌంటర్లలో ఈవీఎంలు, వీవీ ప్యాట్స్, ఇతర ఎన్నికల సామగ్రి పంపిణీతో పాటుగా పోలింగ్ అనంతరం తీసుకుని వచ్చే ఈవీఎంలు అదే కౌంటర్‌లో స్వీకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తయ్యేవిధంగా అధికారులు విధులు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలని ర్వహణకుసర్వం సిద్ధం

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

మాట్లాడుతున్నకలె క్టర్‌తే జస్‌నందలాల్

వనపర్తి, మే 11: మే 13న జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి, వనపర్తి జిల్లాలో సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్‌నందలాల్ పవార్ ప్రకటనలో తెలిపారు. వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 296 పోలింగ్ కేంద్రాలు ,11 ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు వెరసి 307 పోలింగ్ కేంద్రాలకు 20 శాతం అదనంగా 1476 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించామని పేర్కొన్నారు. 369 ప్రిసైడింగ్ అధికారులు, 369 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 738 ఓపీవోలను తీసుకున్నట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 17,38, 254 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళలు 8,73,340 ఓటర్లు, పురుషులు 8,64,875 మంది, ఇతరులు 39 మంది ఉన్నారని వివరించారు. దీనిలో వనపర్తి నియోజకవర్గంలో 2,73,863 మంది ఓటర్లు కుగానూ అందులో పురుషులు 1,35,876, మహిళలు1,37,984, ట్రాన్స్‌జండర్‌లు 3 ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 30 7 పోలింగ్ స్టేషన్లకు 32 రూట్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో హోం ఓటింగ్ కోసం 269 మందిలో 162 పీడబ్ల్యూడీ, 103 సీనియర్ సిటిజన్స్ దరఖాస్తు చేసుకోగా 254 మంది ఓటు హక్కును తమ ఇంటి వద్దనే వినియోగించుకున్నట్లు తెలిపారు. 2,718 మంది పోస్టల్‌బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. ఓటర్లను ఆకర్షించడానికి జిల్లాలో 7 మోడల్‌కేంద్రాలు, 5 మహిళా కేంద్రాలు, 1యువ ఓటర్లు మరొకటి దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

జిల్లాలో 48 గంటల సైలెన్స్

వనపర్తి, మే 11: ఈనెల 13 తేదీన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానానికి పోలింగ్ జరగనున్న నేపథ్యంలో జిల్లాలో 48 గంటల సైలెన్స్ అమలులో ఉంటుందని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం సాయంత్రం 6గంటల నుంచి సోమవారం సాయంత్రం 6 గంటలకు పోలింగ్ పూర్తయ్యే వరకు అమల్లో ఉంటుందన్నారు. అలాగే వివిధ పార్టీలు, అభ్యర్థుల తరపున ప్రచారానికి వచ్చిన ఇతర ప్రాంతవాసులు వెంటనే నియోజకవర్గం వదిలి వెళ్లిపోవాలని ఆదేశించారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్లు 126, 126ఏ, 135సీ ప్రకారం అన్నిరకాల ఎన్నికల ప్రచార సంబంధిత కార్యకలపాలు నిషేధించబడుతాయన్నారు. బహిరంగ సభలు, ప్రసంగాలు, హోటళ్లు, హాల్లో కలవడం, సంగీత కచేరీలు ఏర్పాటు చేయడం, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే ఉద్దేశంతో కూడిన కార్యకలాపాలపై ఈ సైలెన్స్ పీరియడ్‌లో నిషేధం ఉంటుందని తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవం

అంతర్జాతీయ నర్సుల దినోత్సవంని ర్వహిస్తున్న దృశ్యం

వనపర్తి టౌన్, మే 11: జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో ఉద్యోగ, జేఏసీ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్ మాట్లాడుతూ.. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని పేర్కొన్నారు. నర్సులు మానవతామూర్తులని, ప్రజారోగ్య రక్షణకు అందించే తోడ్పాటును గుర్తించి మే 11న నర్సుల దినోత్సవాన్ని నిర్వహిస్తారని గుర్తుచేశారు. అనంతరం కళాశాలల్లో పనిచేస్తున్న మహిళా అధ్యాపకురాలు ఇందిర, ఝాన్సిరాణి, తార, సరస్వతి, మౌనిక, లత, శివమ్మను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కవి పండితులు గిరిరాజాచారి, నాయకంటి నర్సింహశర్మ, విజిలెన్స్ కమిటీ సభ్యులు నాగరాజు, శ్రీనివాసులు, రవికాంత్ ఉన్నారు.

మద్యం దుకాణాలు బంద్

జిల్లా కేంద్రంలో మద్యం దుకాణాలనుమూ సివేయిస్తున్న ఎక్సైజ్ శాఖ సిబ్బంది

వనపర్తి టౌన్, మే 11: జిల్లా కేంద్రంలోని మద్యం దుకాణాలను ఎక్సైజ్ సీఐ ఆధ్వర్యంలో మూసివేయించారు. పార్లమెం ట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు శనివారం సాయం త్రం 6గంటల నుంచి 13న సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలను మూసి ఉంచుతారని ఎక్సైజ్ ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆయన పోలీస్ సిబ్బందితో పట్టణంలోని అన్ని మద్యం దుకాణాలు, బార్ షాపులను మూసివేయించారు. కార్యక్రమంలో ఎస్సై రాజేందర్, శేఖర్ ఉన్నారు.

మద్యం పట్టివేత.. కేసు నమోదు

ఉండవెల్లి, మే 11 : మద్యం అక్రమంగా తరలిస్తున్న నలుగురిపై కేసు నమోదు చేసిన ఘటన శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఏపీ నుంచి కర్నూలు జిల్లా సంతోశ్‌నగర్‌కు చెందిన దూదేకుల రసూల్ 8.5లీటర్లు, నంద్యాలకు చెందిన శివకుమార్‌రెడ్డి 18లీటర్లు మద్యం, ఉండవెల్లి మండలం పుల్లూరుకు చెందిన సురేష్ గౌడ్ 17.5 లీటర్లు మద్యం, ఉండవెల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఇంట్లో మద్యం నిల్వ చేశారనే సమాచారం మేరకు ఎస్ఎఫ్‌టీ టీమ్ అధికారులు తనిఖీలు చేసి 25.9లీటర్లు గుర్తించారు. ముగ్గురు వ్యక్తులు వేరువేరుగా తరలిస్తుండటంతో కేసునమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

బావిలోపడి వ్యక్తి మృతి

పాన్‌గల్, మే 11: బావిలో నీరు తాగేందుకని వెళ్లి ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు కాలుజారి పడి మృతి చెందిన ఘటన మండలంలోని మాధవరావుపల్లిలో శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై వేణు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కవినాయుడు(35) వ్యవసాయ పొలంలోని బావిలో దప్పిక తీర్చుకునేందుకు వెళ్లాడు. దిగుతుండగా కాలుజారి బావిలో పడిపోయాడు. కవికి ఈత రాకపోవడంతో నీట మునిగి మృతి చెందాడు. భార్య పల్లవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.